సీరియల్ రచయిత్రిగా పాపులర్ కావాలనుకున్న ఆవిడ కోరిక తీరిందా?

కోన పద్మావతి కథ

# సీరియల్ దుమారం

నన్ను అందరూ చెత్తకథల రచయిత్రి అని అంటారు. అందుకు కారణం నాకు చెత్తకథల పోటీలో ఉత్తమోత్తమ బహుమతి రావడమే. అలాగని నేను వ్రాసినవన్నీ చెత్తకథలు కాదు. అప్పడాల కర్ర దగ్గర్నుంచి ఆటంబాంబు వరకూ అనేక రకాల కథల పుంఖానుపుంఖాలుగా వ్రాసి దేశంమీదకి తోలేసాను. కానీ అంతవరకూ నేను ఎన్ని కథలు వ్రాసినా ఎప్పుడూ సీరియల్ వ్రాయలేదు. అందుకే ఈసారి సీరియల్ వ్రాయాలనే బ్రహ్మాండమైన ఆలోచన వచ్చింది.

నా ఆలోచన ఎలా గమనించిందోగానీ నా ఆఖరు చెల్లెలు ఒకరోజు నా దగ్గరికి గాలి దుమారంలా వచ్చింది.

“ఏమే చెత్తకథల రచయిత్రి?” ఘాటుగా పిల్చింది.

“ఏమిటే?” నేను విసుగ్గా చూసాను.

“ఏదో సీరియల్ వ్రాయాలని ప్లాన్ వేస్తున్నావట?” వెటకారంగా అడిగింది.

“అయితే ఏమిటట?” అంతే వెటకారంతో అన్నాను.

“అయితే వ్రాయబోకు’?

“జెలసీ”

“జెలసీనా?’ అని పకపకా నవ్వింది. నవ్వుఆపి “నీవు సీరియల్ వ్రాస్తే జెలసీ నాకెందుకు? నీవు అనవసరంగా సీరియల్ వ్రాసి మనుష్యుల ప్రాణాలు తీయకు. ఇప్పటికే తుపాన్లు, వరదలు వచ్చి మనుష్యులు కొట్టుకుపోతున్నారు. నీ సీరియల్ చదివారంటే ఇంక అంతే సంగతులు. గల్లంతే గల్లంతు”

“నాన్సెన్స్. నీవు నాకు చెప్పేది ఏమిటే




? నేను ఎలాగైనా సీరియల్ వ్రాసి తీరుతాను'' మొండిగా అన్నాను.

''అయితే తెలుగు పాఠకుల్ని ఎవరూ రక్షించలేరు'' అవి విసురుగా వెళ్ళిపోయింది.

అది అలా హెచ్చరించడంవల్ల సీరియల్ వ్రాయాలనే కోరిక నాలో మరింత బలంగా పెరిగింది. అందుకే కేలెండర్ చూసుకుని

చెడ్డగిడ్డ నామ సంవత్సర తిథిలేని వార నక్షత్ర యుక్త శుభ ముహూర్తాన సీరియల్ వ్రాయడం ప్రారంభించాను.

ఒకరోజు అభిమానులు గుంపులు గుంపులుగా దండలు దండలుగా వచ్చారని నౌకర్ ఆదయ్యవచ్చి చెప్పాడు. నేను ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయి పోయాను. ఆదయ్య అభిమానులను ఎందర్నో క్రింద హాల్లో కూర్చోబెట్టానని చెబితే పైనుండి క్రిందకి వయ్యారంగా దిగి వచ్చాను. వస్తూనే క్రింద కూర్చున్న అభిమానులందర్నీ ఒక్కక్షణం పరిశీలించాను.

వారంతా దిగులుగా పిచ్చిపట్టిన వారిలా తిక్కతిక్కగా కూర్చుని వున్నారు. అయినా వారందర్నీ చూస్తే నాకు కడుపు నిండిపోయినట్లుగా అన్పించింది. ఆ రోజు భోజనం కూడా చేయనక్కర్లేదు.

"అబ్బ ఎంతమంది అభిమానులో? కొత్త సీరియల్ వ్రాయ డం ప్రారంభించానని తెలిస్న అభినందించడానికి వచ్చారు కాబోలు" సంతోషంతో మునిగిపోతూ వచ్చి వారెదురుగా కూర్చున్నాను.

ఎంతసేపు కూర్చున్నా వారెవ్వరూ మాట్లాడలేదు. నావంక పిచ్చిపిచ్చిగా చూస్తున్నారు. పైగా నా ఎదురుగానే ఒకళ్ళు బుర్రలు ఒకళ్ళు గోక్కుంటూ, మొట్టుకుంటూ, గిచ్చుకుంటూ ఒకళ్ళమీద ఒకళ్ళు దొర్లుకుంటూ సేలు చూసుకోసాగారు.

వాళ్ళ వంక చూస్తే నాకు చిరాకేసింది. ఛీ ఛీ పరాయివాళ్లింటికి వచ్చామనే సంస్కారం లేనట్టుంది. మనసులో అనుకున్నాను. చివరికి గొంతు పెగల్చుకుని "మాదండి నేనే మీ అభిమాన చెత్తకథల రచయిత్రిని" అన్నాను.

వారంతా హిహిహి అంటూ సకిలించారు. వాళ్ళ నవ్వు చూస్తే ఎందుకోగాని భయం వేసింది.

"ఏమిటి నవ్వుతారు" భయంభయంగా అన్నాను.

"అలా నవ్వక ఏం చేస్తారండి. మీరు సీరియల్ వ్రాయడం ప్రారంభించారని తెల్సి వాళ్ళిల్లా పిచ్చివాళ్లైపోయారు. దయచేసి మీరు సీరియల్ వ్రాయడం ఆపండి" ఒక వ్యక్తి దూకుడుగా లోపలికి వచ్చాడు.

"ఇంపాజిబుల్. నేను సీరియల్ వ్రాయడం ఛస్తే ఆపను" నిర్లక్ష్యంగా అన్నాను.

"అయితే వీళ్ళందరి చేత మీ ఇంటిముందు నిరాహారదీక్ష చేయిస్తాను".

"ఎలాగో చావండి" అరిచాను.

గుంపులో నుండి మరొక సత్తిబాబు లేచాడు. "మీరు సీరియల్ ఎలా ఆపాలో మేమూ చూస్తాం"

'ఏమిటి మీరు చూసేది?' అన్నాను.

'చూలండి చెత్తకథల రచయిత్రిగా మీరు కనుక సీరియల్ వ్రాయడం ఆపకపోతే గోల ప్రమాదం ముందు కొస్తుంది"

"ముందు నీ సత్తిగొడవ ఆపు" గర్జించాను.

"చూడండమ్మా దయ వుంచి మీ సీరియల్ ఆపెయ్యండి. జనాలంతా పిచ్చివాళ్ళయితే ఎలాగా?"? ఒకతను దీనంగా అర్థించాడు.

"పిచ్చాసుపత్రిలో చేర్చండి" మొండిగా అన్నాను.

"మీ సీరియల్ విడుదలైతే అవి కూడా ఖాళీ వుంటాయో వుండవో" అతను గొణిగినట్టే అన్నాడు.

"నేను వ్రాసేది వ్రాసేదే" గట్టిగా అన్నాను.

"అయితే మీ నిర్ణయం మారదన్న మాట. చూద్దాం" వచ్చిన వాళ్ళు ధాటిగా వెళ్ళిపోయారు. నేను అలాగే కూర్చుండిపోయాను.

"శుభమా అంటూ సీరియల్ ప్రారంభిస్తే ఇదేం ఖర్మ" నా ప్రాణం ఉస్సూరుమంది.

"శంకరా? కావరా!
ఏమిరా హరహరా!
కాస్త దయ చూపరా దేవరా"

ఆ పాట నా దగ్గరగా వినిపిస్తుంటే ఉలిక్కిపడి చూసాను. కొంతమంది కాషాయాలు, కమండలాలు ధరించి నా ముందు నిలబడివున్నారు.

"ఆదియ్యా ఏమిటి న్యూసెన్సు? వీళ్ళని లోపలికెందుకు రానిచ్చావ్" ఉరిమినట్లుగా అడిగాను.

"ఆరు మీరు సీరియల్ వ్రాస్తున్నారని తెల్సి సంసారాన్ని బిడ్డల్ని వదిలేసి కాషాయగుడ్డలు వంటికి చుట్టేసి కాశీపోతున్నారటమా'? మిమ్మల్నొకసారి చూడాలని బతిమిలాడితే లోపలికి రానిచ్చాను'?

"కాశీ పోక నా ఇంటికి తగలడ్డం ఎందుకు?" కోపంగా అన్నాను.

ఆ వచ్చిన వాళ్ళంతా నా మాటలు వినలేనట్లుగా "శంభో హరదేవా?" అని ఒక్కసారిగా ఇల్లంతా అదిరిపోయేలా అరిచారు.

"వాళ్ళు అంతటితో ఆగకుండా నా ఎదురుగా కూర్చుని భజన ప్రారంభించారు. వళ్ళ భజనకి నా గుండెల్లో రైళ్ళు పరిగెత్తసాగాయి. సహనంగా కాసేపు ఊరుకుని ఇంక భరించలేనట్లుగా "యాదయ్యా" అన్నాను.



## రంగుచీర

ప్రక్కింటావిడతో మమతి "మా ఆయన మిమ్మల్నిలా తినేసేలా చూస్తున్నారని ఏమనుకోకండీ! ఇందాక నేను మీరు కట్టుకున్న రంగులాంటి చీర కొనమని ఆయనతో చెప్పా! అందుకే"

— గోలి శ్రీనివాస్ (తగరపువలస)

"చిత్తం ఇక్కడే వున్నాను ఏమిటమ్మా" అన్నాడు.

"నీళ్ళని బైటికి నెట్టి తలుపెయ్యి" అన్నాను.

ఆ వచ్చిన వాళ్ళంతా మళ్ళీ "శంభోశ్శంకరా" అంటూ గొంతెత్తారు. వాళ్ళు ఏమనుకున్నారో ఏమోగాని అక్కడ్నుంచి లేచి బైటికిపోతూ.

"మాయా లోకమురా
మట్టి లోకమురా
కథలు కవితలు నమ్మబోకుమురా"

అని పాడుకుంటూ రోడ్ల వెంట భజన చేసుకుంటూ సాగిపోయారు.

నాకు గాలిదుమారం వచ్చి వెలసినట్లుగా అన్పించింది. నా ఇంటి మీద దాడి చేస్తున్న మనుష్యుల్ని బట్టి నా సీరియల్ చాలా దుమారం రేపుతుందని గ్రహించాను. నా మనస్సంతా చాలా చికాగ్గా తయారయ్యింది.

నా సీరియల్ ఆపమంటూ ఒకప్రక్క ప్రజలు దీక్షలు, వ్రతాలు చేపట్టారు. అయినా నేను సీరియల్ ఆపలేదు. నా సీరియల్ ఆపమంటూ ఉద్యమాలు చేయడం వల్ల ప్రజలేం బావుకున్నారో తెలియదుగాని నాకు మాత్రం విపరీతమైన పబ్లిసిటీ వచ్చింది. నా సీరియల్ ప్రచురించే పత్రికా సంపాదకులు కూడా తమ పత్రికలో బాగా పబ్లిసిటీ ఇచ్చేసారు.

"ఢాకినీ—ఢీకని సీరియల్ ప్రచురించవద్దని ప్రజలు గోల చేస్తున్నారు. అయినా త్వరలో మీరు ఉత్సాహంగా ఎదురుచూసే సీరియల్ ప్రారంభం" ఆవారం పత్రికలో మొదటి పేజీలో పెద్దక్షరాలతో వేసారు. ఎక్కడ చూసినా సంచలనం... కలవరం...

ఆ రోజు మళ్ళీ నా ఆఖరి చెల్లెలు గూనుకుయాట నా దగ్గరికి వచ్చింది.

"ఏమిటి వచ్చావ్" దాన్ని చూస్తూ అడిగాను.

"నీ సీరియల్ ఆపవా" అది కొట్టినట్టే అడిగింది.

"ఛస్తే ఆపను"

"ఒక్కసారి విశాఖపట్నం వెళ్ళిచూడు'
?

"ఎందుకు"

"ఎందుకని అంత నెమ్మదిగా అడుగుతావే! నీ సీరియల్ విడుదల కాకముందే పిచ్చాసుపత్రికి అంతా జనం నిండిపోయారు. ఇంకా చోటు చాలక కుప్పలుతెప్పలుగా విశాఖపట్నం రోడ్లు పట్టుకుని తిరుగుతున్నారు."

"ప్చ్ ప్చ్ పాహిమాం! పాహిమాం? వారిని ఆ కనకమహాలక్ష్మియే రక్షించుగాక" సినిమా ఫక్కీలో అన్నాను.

"ఛీ ఆపు నీ సినిమా డైలాగులు"

"అరే సినిమా డైలాగులంటే గుర్తు వచ్చింది. నా సీరియల్ సినిమాగా కూడా తీస్తారట"

"అయితే చచ్చాం" అది మూర్ఛవచ్చి క్రింద పడిపోయింది.

"అమ్మో చెల్లి నా తల్లె. ఎంత పని జరిగిందే" నేను కంగారు పడలేదు. చక్కని ప్రాస నా మాటల్లో కుదిరిందని సంబరపడ్డాను.

ఆదియ్య మాత్రం ఖంగారు పడ్తూ

"అయ్యో సుమతమ్మ ఎంత పని జరిగిందమ్మా" అంటూ వచ్చి ముఖాన కడివెడు (క)నీళ్ళు కార్చాడు. దాంతో అది శివంగిలా కూర్చుంది. ఆ సమయంలో అది నాకు దయ్యం పట్టిన స్త్రీలా కన్పించింది. హఠాత్తుగా నాకొక బ్రహ్మాండమైన అయిడియా వచ్చింది. నేను కలం తీసుకుని దయ్యం పట్టిన స్త్రీ ఎలా వుంటుందో ఒక రెండు పేజీలు దాన్ని చూస్తూ వర్ణించి అవతల పారేసాను.

అది ఉగ్రం వచ్చిన దానిలా ఊగిపోతూ నా మీదకి వచ్చింది. నా చేతిలో కలం లాగి దూరంగా గిరాటు వేసింది. నా పీక పట్టుకుంటూ నీవు సీరియల్ వ్రాయడం ఆపుతావా లేదా" క్రోధంగా అడిగింది.

నేను గుడ్లు తేలేసి నా పీక వదిలించుకోవ డానికి చూసాను. అది పట్టు వదల్లేదు. ఇంతలో ఆదియ్య భోరుభోరుమంటూ ఇట్లాగ కరుచుకుపోతున్నారేమిటి తల్లీ" అంటూ చేతులు నా పీక నుండి వదిలించాడు.

ఈసారి భోరుభోరుమనడం సుమతి వంతయ్యింది. అలా క్రిందపడి దొర్లిదొర్లి ఏడుస్తున్న సుమతి వంక ఆదియ్య దిక్కుమొహం వేసుకుని చూడసాగాడు.

"ఇదేంది తల్లీ ఇందాక బంగారంలా వున్న పెల్లెమ్మ అట్లాగయినాది? ఇదో కొత్తరకం జబ్బా?" నా వంక చూస్తూ అడిగాడు.

దానికి సుమతి పిచ్చిపట్టిన దానిలా "ఓహో హో హో" అని నవ్వింది. ఈసారి నేను కూడా హడలిపోయాను. కానీ సుమతి మాత్రం గాంభీర్యంగా మారి సీరియస్‌గకా ముఖంపెట్టి ఆదియ్య వంక చూసింది.

"ఆదియ్యా నీకు చదువొచ్చా?"

"వస్తే మీకాడ నౌకరి ఏటి చేత్తానమ్మా కలకటేరు నయి వుండేవాడ్ని" ఆదియ్య మెలికలు తిరిగాడు.

"అందుకే బ్రతికిపోయావ్" అంది సుమతి.

"భలే విచిత్రంగా మాట్లాడుతున్నారమ్మా! చదువస్తే గ్నాన వంతులవుతారంటిరి"

"ఛ ఛ ఆ అన్న చవటెవరు? చదువొ



## సరికొత్త అగ్నిపర్వతాలు

అగ్నిపర్వతాలు ప్రపంచంలో చాలా ఉన్నాయి! వీటికితోటు మరో పది కొత్త అగ్నిపర్వతాల్ని అమెరికాకు చెందిన రాబర్ట్ ఎంబ్లే అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు. పసిఫిక్ మహాసముద్రంలో వాషింగ్‌టన్‌కు 480 కిలో మీటర్ల దూరంలో 16 కిలోమీటర్ల పొడవైన ప్రదేశంలో అవి ఉన్నాయి. వాటిలో కొన్ని 30 మీటర్ల ఎత్తు, 800 మీటర్ల వెడల్పుతో భయంకరంగా లావా వెదజల్లుతున్నాయని శాస్త్రవేత్త అంటున్నారు. వీటి ఫోటోల్ని కూడా ఈ మధ్యన కొన్ని విజ్ఞాన పత్రికలలో ప్రచురించారు!

—ఆర్బీయన్

స్తే మా అక్కలాంటి రచయిత్రులు వ్రాసిన

ఆమె చుట్టూ వున్న బంధుజనం సపరివారం "అయ్యో ఊరుకో ఆదిలక్ష్మి. నీ ఖర్మలా కాలిపోయింది" అంటూ ఆవిడ్ని ఓదార్చసాగారు.

నేను పరమాశ్చర్యంలో మునిగిపోయాను "ఆవిడ దేవుడు ఇల్లు వదిలి పారిపోతే నా దగ్గరకొచ్చి ఈ శోకాలు ఏమిటి?"

అందుకే విసుగ్గా చూస్తూ అన్నాను. "చూడమ్మా నీ దేవుడు రావుడో భీముడో దేవుడెవ్వడూ ఒకే చోట కాపురముండడు. సర్వాంతర్యామి. ఎక్కడున్నాడో వెతుక్కో నీ శోకాలాపి" అన్నాను.

ఆదిలక్ష్మి ఏడుపు మరింత ఉధృతమైంది ఒక ముత్తయిదువ దూకుడుగా నాముందుకొచ్చింది.

"చాలు చాల్లేమ్మా ఆవిడ భర్తపోయి ఆవిడ ఏడుస్తుంటే మధ్యలో నీవు కన్పించని దేవుడు గురించి చెప్తావేంటి" అంటూ ఈసడించింది.

ఆ మాటలకి నేను ఖంగుతిన్నాను.

"ఆవిడ భర్తపోతే ఇక్కడికెందుకొచ్చింది" అన్నాను.

ఆదిలక్ష్మి పక్కనున్న ఆవిడ చ్రరున ముక్కు చీదేసింది. "ఏమి చేయమంటావమ్మా? ఢాకినీ ఢీకిని సీరియల్ ఎవరో చెత్తకథల రచయిత్రి వ్రాస్తుందని పేపర్లో చూసాడు. అంతే ఆ వార్త చదివి మా ఆదిలక్ష్మి భర్త ఇల్లు వదిలి పెట్టేసాడు" అంది.

"ఏమోనమ్మా వదిన. ఆ చెత్తకథల రచయిత్రి ఎవరో కాదు ఈవిడే" మరోకావిడ నన్ను చూపించింది.

"అయ్యో నాతల్లీ నీవేనమ్మా ఇలా సంసారాలు కూల్చేస్తూ నీ చేతులెలా వ్రాస్తున్నాయమ్మా. నీకూ ఇరిగిపోనూ నీ వ్రేళ్ళు విరిగిపోను" ఆవిడ శాపనార్థాలు పెట్టసాగింది.

నేను భరించలేకపోయాను. "గెటౌట్ ఫ్రమ్ హియర్" కోపంగా అరిచాను.

ఆదిలక్ష్మి అన్న ఆవిడ ఒక్కసారిగా గొల్లుమంది. అమాంతంగా నా కాళ్ళమీద పడిపోయింది. తల్లీ నీకు పుణ్యం వుంటుంది నీవు వ్రాసే ఆ సీరియల్ ఆపేసి నా సంసారం నిలబెట్టు తల్లీ" అన్నది.

"డామిట్ నీ సంసారం నామూలాన పడిపోయిందా?"

"ఒట్టిపోవడం కాదు తల్లీ. తుపాను గాలి సోకినట్లుగా సర్వం కూలిపోయింది."

"కూలిపోయిందో సోలిపోయిందో, నేను చస్తే నా సీరియల్ ఆపను" అన్నాను.

ఆ వచ్చిన వాళ్ళు మరింత శోకాలు పెట్టారు. వాళ్ళ శోకరాగాలకి నా చెవులు తూట్లు పడిపోసాగాయి.

"ఆదిత్యా వీళ్ళని బైటకి నెట్టే తలుపెయ్యి" చిరాగ్గా అన్నాను,

"వెళ్ళండి వెళ్ళండి"ఆదిత్య తరిమినట్లు వచ్చాడు.

"మమ్మల్ని గెంటవద్దులే మేమే వెళ్తాం." అంటూ వాళ్ళు పళ్లుకుంటూ బైటకి నడిచారు.

ఒక్కసారిగా సర్దుమణిగినట్లు అయిపోయింది. నేను అలాగే కూర్చుండిపోయాను తోచనట్లుగా.

* * *

ఆ రోజు నేను వారపత్రిక ఆత్రంగా తిరగేశాను. ఎన్ని పేజీలు త్రిప్పినా నా సీరియల్ కనపడలేదు. "అరే ఇదేమిటి ఈరోజేగా నా సీరియల్ ప్రచురిస్తామని నెలరోజులనుండి పత్రికవాళ్ళు ఊరిస్తూ ప్రకటన చేస్తున్నారు. మరి నా సీరియల్ ఈ వారం ఎందుకు ప్రచురించలేదు" అనుకుంటూ పేజీలు తిప్పుతూనే ఒక పేజీ దగ్గర చూపులు ఆగిపోయాయి. అక్కడిలా వుంది.

"ఢాకిని—ఢీకిని సీరియల్ కొన్ని అనివార్య కారణాలవల్ల ఈవారం ప్రచురించలేకపోయాం. మీరు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న సీరియల్ రేపు వారమే ప్రారంభం తప్పక చదవండి" నాకది చూడగానే అంతా అర్థమయిపోయింది. సస్పెన్సుకోసం పత్రిక వాళ్ళు అలా వేసారన్నమాట.

"ఓహో ఎంత అద్భుతం. ఇలా అయితే నా సీరియల్‌కి రాజయోగం పట్టినట్లే. ఒకప్రక్క పత్రికవాళ్ళు పబ్లిసిటీ. మరోపక్క ప్రజలు నా సీరియల్ ఆపమంటూ సమ్మెలు, వాకౌట్‌లు ఓహో ఇలా అయితే నా సీరియల్‌కి రాజయోగంగాక మరేమిటి" ఇలా అనుకుంటూ పొంగిపోతున్న నా దగ్గరికి యాదయ్య బుర్ర గోక్కుంటూ వచ్చి నిల్చున్నాడు. వాడి వాలకం చూస్తుంటే ఏదో అడగాలని అడగలేక తటపటాయిస్తున్నాడని గ్రహించాను.


అడ్డమైన చెత్త చదవాలి. పిచ్చిపట్టి చావాలి" గొంతు చించుకుంది.

దానికి ఆదయ్య భయపడిపోయాడు.

"అమ్మమ్మ మమతమ్మ తల్లీ నదువొచ్చి వోళ్ళు మీ అక్కా మీరు తేల్చుకోండి. ఇందులో నన్ను ఇరికించవద్దు" అంటూ—బతిమిలాడుకుని పారిపోయాడు.

ఇంక మమత నాపై ధ్వజమెత్తింది. "అక్కా ఆఖరిసారిగా అడుగుతున్నాను నీ సీరియల్ వ్రాయడం ఆపుతావా లేదా?" అరిచినట్టే అడిగింది.

"ఆపనుగాక ఆపను. అది సినిమా



కూడా తీస్తాం'' దానికన్నా ఎక్కువగా అరచి చెప్పాను.

''రామరామా తెలుగు పాఠకుల్ని, సిని మా ప్రేక్షకుల్ని ఆ భగవంతుడే రక్షించాలి'' అంటూ పిచ్చిపట్టిన దానిలా నా గదిలోనుం డి పారిపోయింది.

ఇంతలో క్రింద ఏడుపులు పెడబొబ్బ లు హృదయవిదారకంగా విన్పిస్తుంటే పరుగు పరుగున క్రిందకి వచ్చాను.

కొంతమంది స్త్రీలు గుడ్లనీరు కుక్కుకుం టూ ఏడుస్తూ నిలబడివున్నారు.

''ఏమిటి ఏమైంది?''

ఆ వచ్చిన వాళ్ళల్లో ఒకావిడ శోకాలు మరింత పెంచింది. ''దేవుడా రావుడా నీకెంత కష్టం వచ్చింది దేవుడా? నీవు ఇల్లు వదిలి పారిపోయి ఏం చేస్తావ్ దేవుడా'' అంటూ నా ప్రశ్నకి జవాబు ఇవ్వకుండానే ఏడ్పు పెంచేసింది.

''ఏమిటి యాదయ్యా'' అన్నాను.

''నేనొక మాట అడుగుతాను. మీరు కోపం తెచ్చుకోరు గదమ్మగోరు'' అన్నాడు.

''తెచ్చుకోను. ఏమిటో చెప్పు'' అభయం ఇచ్చినట్టు అన్నాను.

''మీరేదో సీరియల్ వ్రాస్తుంటే ఇంత మంది ఇన్నివిధాల అవస్థలు పడ్తున్నారేమిట మ్మా! ఆ సీరియల్ ఏదో ఆపేయ్యరాదమ్మ గోరు'' అన్నాడు.

ఆ మాటలకి నేను మండిపడ్డట్టు చూసాను. ''ఛట్ నీకు తెలియదు యాద య్యా. ఎవరెన్ని అనుకున్నా నేను ఛస్తే సీరియల్ ఆపకూడదు. వాళ్ళంతా అసూ యతో అలా భగ్గుమంటున్నారు. నేను సీరియల్ వ్రాస్తే మహారచయిత్రినయిపోయి దేశాన్ని ఏలేస్తానని వారిభయం''

''ఓరి బాబో! ఓరి బాబో! మీరు నీవు మినిట్టరయి పోతారా'' యాదయ్య గుండెల్లు ధమధమా బాదుకున్నాడు.

''అయితే తప్పులేదుగా సినిమా యాక్టర్ల ''ఓ ఫోజు పెట్టి అన్నాను.

''అప్పుడయితే మాలాంటి పేదోళ్ళని కనకరించి సూత్తావమ్మా?''

''ఛట్ నన్ను పట్టుకుని ఎంత మాట న్నావ్ యాదయ్యా? నా దగ్గరుండే అన్నావే ఇలాటి కారుకూతలు. మరొకరి దగ్గర కూయకు. పేదోళ్ళని కనికరించిన రాజకీయ నాయకుడెవ్వడూ చరిత్రలో ఇంతవరకూ బ్రతికి బట్టకట్టిన దాఖలాలు లేవు. ఊరికే వేదికలెక్కి పేద జనోద్ధరణ గురించి ఉపన్యాసాలిస్తా' అన్నాను.

''అయితే ఇది చాలా దారుణం అమ్మగో రు''

''దారుణం అని అలా గొంతు చించుకో కు. ఉగ్రవాదివని చెప్పి జైల్లో పెట్టించగల మ మిన్నష్టర్నయితే''

''అమ్మో అమ్మో మీలాటోళ్ళతో నాకెం దుకు వాదన?'' వాడు గుండెలు బాదుకుం టూ లోపలికి వెళ్తుంటే నేను హాయిగా నవ్వుకున్నాను.

* * *

ఆ వారం పత్రికలో కూడా నా సీరియల్ నేనారో లేదోనని ఆత్రంగా పత్రిక త్రిప్పిచూసాను. హమ్మయ్యా నేనారు అను

కుంటూ సంతృప్తిగా ఊపిరి వదిలాను.

పత్రికలో ఎలా ప్రింటయ్యిందో చూద్దామని ఆత్రంగా ధాకిని—ఢీకిని వున్న పేజీ త్రిప్పి చదవాలని చూసాను. కానీ అంతలోనే నా చూపులు గుమ్మం దగ్గర అతుక్కుపోయాయి. అక్కడ నిల్చున్న ఆకారం చూడగానే "కెవ్వు" మంటూ అరిచాను.

అక్కడ నల్లిగా తుమ్మమొద్దులా తల ఊగిపోతూ చేతులు కాళ్ళు వ్రేలాడేస్తూ నిలబడలేనట్లుగా ఒక ఆకారం నిల్చుని వుంది.

నా వళ్ళంతా జరజరా వణుకు పుట్టింది. కొంపదీసి నేను వ్రాసిన సీరియల్‌లోని దయ్యం ప్రాణం పోసుకుని రాలేదుకదా?" అనుకున్నాను.

"ఒసేయ్ క్షుద్రవధా?" ఆ ఆకారం భీకరరంగా అరిచింది. నాకు భయంతో ముచ్చెమటలు పోసాయి. "క్షుద్రవధా అని నా కలం పేరుతో అంత భీకరంగా పిలిచేది ఎవరబ్బా" ఒక్కవక్క ఆలోచించసాగాను.

చాలా వైవిధ్యంగా వుంటుందని నా కలానికి తగిలించుకున్న పేరు అంత భయంకరంగా వుంటుందని అప్పుడే తెల్సుకున్నాను.

ఆ ఆకారం మళ్ళీ క్రూరంగా గర్జించింది. "ఒసేయ్ క్షుద్రవధా" ఈసారి ఆ గొంతు గుర్తు పట్టిన నేను గతుక్కుమన్నాను.

"అక్కా! పెద్దక్కా! ఏమిటే ఇలా అయిపోయావ్" పరుగు పరుగున దగ్గరకి వెళ్ళాను. నాకు నోట మాట రావడంలేదు. తెల్లగా కుందనపు బొమ్మలా వుండే అక్క నల్లగా భయంకరంగా వుంది.

"ఏమిటే ఇంకా అడుగుతున్నావా. నీకు సిగ్గుగాలేదు. అలాంటి సీరియల్ రాసి దేశం మీదకి తోలెయ్యడానికా" అంది.

నాకు చప్పున అనుమానం వచ్చింది.

"పత్రికలో సీరియల్ అప్పుడే చదివేసావా అక్కా?" అన్నాను.

"చదవకుండానే ఇలా అయిపోయానంటావా! ఇదిగో నీకన్నా పెద్దదాన్నయినా



## లీటరు

*"లీటరు కిరోసిన్ ధర ఎంత?" షాపువాడిని అడిగాడు రవి.*

*"నాలుగు రూపాయలు..."*

*"అయిదు లీటర్లు తీసుకుంటే ఏమయినా తగ్గుతుందా...?"*

*"ఆ... ఒక లీటరుదాకా...!" అని చెప్పి నాలిక్కరుచుకున్నాడు షాపువాడు.*

*—వకెస్మైల్ (నందికొట్కూరు)*

విన్ను వేడుకుంటున్నాను. దయచేసి ఆ సీరియల్ ఆపించెయ్యి'' అంది.

మా అక్కవంక ఏదో చేయించకూడని పని నాచేత చేయించడానికి వచ్చిన విదేశీ గూఢచారిని చూసినట్లుగా చూసాను.

చివరికి గొంతు పెగల్చుకుని "అలా ఆపించడం సాధ్యంకాదక్కా! ఆ సీరియల్ కోసం ఎంతమంది పిచ్చెక్కినట్టు ఎదురు చూస్తున్నారు'' అన్నాను.

"హ్హాహా ఏమిటి ఆ సీరియల్ కోసం ఎదురు చూస్తున్నారా? ఓహోహోహో'' పిచ్చిపట్టిన దానిలా దొర్లిదొర్లి నవ్వింది. నవ్వి నవ్వి ఏడ్చింది.

అయినా సరే, విన్మకి నీరెత్తినట్లుగా పట్టనట్లు చూస్తుండిపోయాను.

ఇంక లాభం లేదనుకున్నది కాబోలు "అయితే సీరియల్ ఆపనంటావా?'' అంది

"ఆహా ఎవరెన్ని విధాల అడ్డుపెట్టినా నా సీరియల్ ఆపనుగాక ఆపను'' మొండిగా అన్నాను.

ఇంకా కాసేపు ఆగితే మా ఇద్దరి మధ్య ముష్టియుద్ధాలు జరిగేవే. కానీ ఇంతలో ఆ గదిలోకి ఒక యువకుడు దూసుకుంటూవ చ్చాడు.

ఆ వచ్చిన వ్యక్తిని చూసి నేను పరమాశ్చ ర్యంతో మునిగిపోయాను. అతనిది చాలా హాండ్సమ్ పర్సనాలిటీ.

"పల్లవి'' అతను సరాసరి వచ్చి నా గడ్డం పట్టుకుని పైకి ఎత్తుతూ తీయగా పిల్చాడు నా అసలు పేరుతో.

నేను మంత్రముగ్ధురాలిగా అలాగే అతని కళ్ళల్లోకి చూస్తుండిపోయాను.

"నేను ఈరోజు బెంగుళూరు నుంచి వచ్చాను. ప్లేన్ దిగగానే వినకూడని వార్తలు ఎన్నో విన్నాను. ఏమిటి నువ్వు ఏదో సీరియల్ వ్రాస్తున్నావట నిజమేనా?'' అత ను చెప్పుకుపోతూ అడిగాడు.

"నిజమే?'' అన్నాను.

"అయితే ఆ సీరియల్ వల్ల జనం ఎంత ప్రమాద స్థితిలో పడ్డారో నీకు తెల్సా''

"ఊహూ తల అడ్డంగా ఊపాను.

"ఎంత ప్రమాదస్థితిలో పడ్డారు'' అన్నాను మళ్ళీ.

"ఒక్కసారిలా రా'' అతను నా చేయి పట్టుకుని చకచకా బాల్కనీలోకి లాక్కునొ చ్చాడు.

నేను అక్కడ్నించి రోడ్డు మీదకి చూసా ను.

రోడ్డుమీద జనాలు చచ్చిన శవాల్లా ప్రాణాలు ఎక్కడో గాల్లికి వదిలేసినట్లుగా నిర్జీవంగా, చెల్లాచెదరుగా పిచ్చిపిచ్చిగా తిరు గుతున్నారు.

"బాప్‌రే వాళ్ళు మనుషులేనా'' అన్నా ను కళ్ళు పెద్దవిచేసి.

"ఇంతకుముందు మనుష్యులే. నీ సీరియల్ చదివి అలా అయిపోయారు. ఇప్పటికైనా అర్థమైందనుకుంటాను. ఇప్పుడే నీ సీరియల్ ఆపెయ్యమని మీ పత్రిక వాళ్ళకి ఫోన్ చెయ్యి'' అతను ఆజ్ఞాపిస్తున్నట్లు గా అన్నాడు.

నేను మాట్లాడలేదు.

"నేను చెప్పుంటే నీకర్థం కావడంలేదు. నీ సీరియల్ ఎంత పిచ్చిగా వుందో

ఒక్కసారి చదివి వినిపించమంటావా'' అతను చ్చరున నా చేతిలో పుస్తకం లాక్కున్నాడు.

"అది అర్ధరాత్రి 12 గంటల సమయం ఢాకిని ఢీకిని, భూత ప్రేత పిశాచాలు రోడ్లవెంట పరిగెత్తున్నట్లుగా వుంది. రోడ్డుకిరువైపులా వున్నరెండు మర్రి చెట్లు దయ్యం పిల్లల్లా జుట్టు విరబోసుకుని వున్నాయి. సరిగ్గా అదే సమయంలో ప్రకృతిని దడదడలాడిస్తూ భూతద్రష్ట రోడ్డుపై మంత్రాలు వల్లిస్తూ నగ్నంగా శ్మశానంలోకి నడిచి వెళ్తున్నాడు.

అతను చదువుతుంటే ఏ భావం లేకుండా తదేకంగా అతన్నే చూస్తూ నిలబడిపోయాను.

అతను చదవడం ఆపి పుస్తకం నేలకేసి విసిరికొట్టాడు. "చూసావా నీ క్షుద్రసాహిత్యం ఎంత దారుణంగా వుందో. అసలు నీకు సాహిత్యమంటే ఏమిటి తెల్సు. హాయిగా గిలిగింతలు పెడ్తూ సమాజాన్ని ఆలోచింపజేసేదిగా వుండాలి సాహిత్యమంటే. ఇలా ప్రజల్ని లేనిపోని అపోహలతో ముంచుతూ భయభ్రాంతులని చేసి పిచ్చిపట్టినట్లుగా వుండకూడదు. పద లేచి ముందు మీ పత్రికా సంపాదకునికి నీ సీరియల్ ఆపమంటూ ఫోన్ చెయ్యి'' అతను నన్ను ఫోన్ దగ్గరికి లాక్కెళ్ళాడు రెక్క పట్టుకుని ఈడ్చుకుంటూ.

నేను నీరసంగా ఫోన్ పట్టుకుని ఆ సీరియల్ ప్రచురించవద్దని ఎడిటర్‌కి ఫోన్ చేసాను. అవతల ఎడిటర్ ఎన్నెన్నో ప్రశ్నలు అడుగుతున్నా సమాధానం చెప్పకుండా అలాగే క్రింద కూలబడిపోయాను.

ఆ యువకుడు నేను ఫోన్ చెయ్యడంలో విజయగర్వంతో నవ్వుకుంటూ బైటికి వెళ్ళిపోయాడు. వెళ్ళిపోతున్న అతనివంకే నేను గుడ్లప్పగించి చూస్తుండిపోయాను.

ఎంతమంది ఎన్ని విధాలుగా నాతో సీరియల్ ఆపించాలని ప్రయత్నించినా సాధ్యం కానిది ఇతనికెలా సాధ్యమైందని మీరు ఆశ్చర్యపోతున్నారా?

అతను మరెవ్వరో కాదు.

భారత స్త్రీగా నేను ఒకే ఒక వ్యక్తి ముందు తలవంచాలి. నన్ను శాసించి ఆజ్ఞాపించిన ఆ వ్యక్తి నా భర్త!!!

(ఈ కథ ఎవర్ని ఉద్దేశించి వ్రాసినది కాదు. ఇందులోని వ్యంగ్య విమర్శ సరదాకోసం వ్రాసినవి మాత్రమే. —రచయిత్రి)

*

